మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

### వర్గీకరణలో ప్రధాన
# భూమిక కాంగ్రెస్ పార్టీదే
**పోరాడి సాధించుకున్న వర్గీకరణ చరిత్రలో నిలిచిపోతుంది**

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** ఏళ్ల తరబడి పోరాడి సాధించుకున్న వర్గీ కరణలో ప్రధాన భూమిక కాంగ్రెస్ పార్టీదే నని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడతూ ఒక చారిత్రాత్మక సాధింపుకోసం దశాబ్దాల కాలంగా నిరంతరాయంగా పోరా డి సాధించుకున్న వర్గీకరణ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఉద్యమం కొరకు చాలామంది మేధావులు, విద్యార్థులు వారి జీవితాలను పణంగా పెట్టారని, ముందుండి ఉద్యమాన్ని నడిపించిన మందకృష్ణ మాదిగది ప్రత్యేక స్థానమని కొనియాడారు. మరువలేని వారి త్యాగాఫలాలు భావి తరాలకు ఎంతగానో ఉపయోగపడతాయని, వర్గీకరణ కోసం ముందు నుంచి చిత్తశుద్ధితో పనిచేసింది. ఒక్క కాంగ్రెస్సేనని గుర్తు చేశారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే వర్గీకరణ కోసం బిల్లును ప్రవేశపెట్టడం జరిగిందని, నేటి ఇందిరమ్మ రాజ్యంలో రేవంత్ సర్కార్ సుప్రీంకోర్టులో వర్గీకరణ అమలుపై ప్రత్యేక గళం వినిపించి వర్గీకరణ సాధించేందుకు కృషి చేసిందని తెలిపారు. పోరాడి సాధించుకున్న వర్గీకరణను రాష్ట్రంలో వెంటనే అమలు పరిచేందుకు ప్రత్యేక కమిటీని వేసి తన నిబద్ధతను చాటుకున్నా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కమిటీ పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

### ఆడపిల్లలని
# చదవనిద్దాం.. ఎదగనిద్దాం
**బేటి బచావో బేటి పడావో ర్యాలీ**

**ప్రారంభంలో మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి**

**ర్యాలీ ప్రారంభిస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** ఆడపిల్లలను చదివించాలని వాళ్ల అభివృద్ధికి అడ్డుపడొద్దని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్ర బోయి సూచించారు. బేటి బచావో బేటి పడావోలో భాగంగా బుధవారం జిల్లా కార్యాలయ సముదాయం (ఐడిఓసి) నుండి ఎంవీఎస్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ వరకు టూ వీలర్ వెహికల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్య అతిథిగా కలెక్టర్ విజయేందిర బోయి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీలో మహిళా శిశు సంక్షేమ అధికారిణి జరీనా బేగం, ఎంవిఎస్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ పద్మావతి, లీడ్ బ్యాంక్ మేనేజర్ భాస్కర్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మాస్ మీడియా అధికారిణి మంజుల, పోలీస్ డిపార్టుమెంటు శాఖ షి టీమ్స్, సిడిపివో లు, సూపర్ వైసోర్స్ మహిళా ఉద్యోగులు, విద్యార్థులు మహిళా, శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ నున్సి ఐసిపిఎస్, సఖి మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

### ఈవీఎం గోదాములపై
# పోలీసుల నిరంతరం నిఘా
**వనపర్తి టౌన్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** జిల్లాలోని ఈవీఎంల గోదాము పటిష్టమైన భద్రత నడుము ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ ఈ.వి.యం గోదాము నెల వారీ తనిఖీలో భాగంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు తో కలిసి పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని ఈవీఎంల గోదాము పోలీసుల పర్యవేక్షణలో నిరంతర నిఘాలో ఉందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గోదాం దగ్గర నిత్యం విధులు నిర్వహిస్తున్న పోలీసుల వివరాలు అడిగి రిజిస్టరు ను పరిశీలించారు. గోదాము వద్ద సీసీ కెమెరాలతో పర్యవేక్షణ గురించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ మోడల్ ఇల్లు పరిశీలన రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయాలని సూచించిన నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు? అని ప్రశ్నించగా హౌసింగ్ డిఈ బదులిస్తూ 23,20విస్తీర్ణంలో, రూ.5లక్షలవ్యయంతో, సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. కాగా మోడల్ హౌస్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాల విషయంపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో జెడ్పిసీఈఓ యాదయ్య,ఆర్డీఓ సుబ్రమణ్యం,జడ్పీ డిప్యూటీసీఈఓ రామమహేశ్వర్, హౌసింగ్ డిఈ విటోబా, తహశీల్దార్ రమేష్ రెడ్డి, ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించాలి
**విద్యార్థులకు డిజిటల్ కంటెంట్ అందజేసిన ఎమ్మెల్యే**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకొని పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు సూచించారు.మహబూబ్‌నగర్ పట్టణంలోని మహబూబ్‌నగర్ గ్రామర్ స్కూల్,ఫాతిమా విద్యాలయ, క్రీస్తు జ్యోతి, శ్రీ అక్షర, గెలాక్సీ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే ఆత్మీయ కానుకగా 2డి,3డి యానిమేషన్ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను తన సొంత నిధులతో ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం కూడా ఈ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను అందించడం జరిగిందని, అందువల్ల పదవ తరగతి ఫలితాల్లో 23 అధికంగా ఫలితాలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. ఈ సంవత్సరం ఇంకా వార్షిక పరీక్షల కోసం 45 రోజుల సమయం ఉందని ప్రతిక్షణం కూడా చాలా విలువైనదని, ప్రతి ఒక్కరూ ఈ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను ఉపయోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆయన తెలిపారు. ఈ మెటీరియల్స్ మహబూబ్‌నగర్‌లో తప్ప ఎక్కడా అందుబాటులో లేవని ఇవి కేవలం మన మహబూబ్‌నగర్ విద్యార్థులకు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, తెలంగాణ రాష్ట్ర సిలబస్ మాత్రమే ఉంటుందని ఆయన చెప్పారు. ఇన్నాళ్లు మీ పాఠశాలల్లో మీ ఉపాధ్యాయులు మీకు బోధించిన పాఠ్యాంశాలు మరోసారి రివిజన్ చేసుకొని మీరంతా మంచి ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు. ఈ స్టడీ మెటీరియల్ చాలా విలువైనదని మీరు తప్పక ఉపయోగించి పదవ తరగతి పబ్లిక్ పరీక్షలల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.మహబూబ్‌నగర్‌ను ఎడ్యుకేషనల్‌లోనే కాదు, క్రీడలు, సాహిత్యం , సామాజిక సేవా ఇలా అన్నిరంగాల్లో మొదటిస్థానంలో -మిగతా3లో..

**గోదాము తనిఖీ చేసిన కలెక్టర్**

# నీటిని విడుదల చేయండి
**కర్ణాటక ముఖ్యమంత్రిని కోరనున్న మంత్రి జూపల్లి, ఎమ్మెల్యేలు**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సాగు, తాగునీటి అవసరాలకు 5 టీఎంసీల నీటిని అత్యవసరంగా విడుదల చేయాలని వద్దు జూపల్లి సమక్షంలో ఎమ్మెల్యేల బృందం కర్ణాటకకు బయలుదేరింది. జూరాల ప్రాజెక్టులో జలాలు అడుగంటిన నేపథ్యంలో నీటి విడుదల అనివార్యమైంది.ఈక్రమంలో బుధవారం మంత్రిజూపల్లికృష్ణారావు ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, గవినోళ్ల మధుసూదన్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌తో కలిసి బెంగళూరు బయలుదేరారు. కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను కలిసి నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి జూరాలకు నీటిని విడుదల చేయాలని కోరనున్నారు. కర్ణాటక ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నీటి విడుదల చేస్తే తాగునీటికి సాగునీటికి ఇబ్బందులు తప్పను ఉన్నాయి.

### మార్కెట్ దోపిడీకి గురౌవుతున్న
# మామిడి రైతులు

**మార్కెట్‌లో పోసిన మామిడికాయలు**

**దళారులపై పర్యవేక్షణ లేని ప్రభుత్వం**

**మామిడికి గిట్టుబాటు ధర**

**నిర్ణయించాలి అంటున్న రైతులు**

**కాయ నాణ్యతకు కవర్లు**

**మామిడి కాయలకు కవర్లతో కట్టిన దృశ్యం**

**వీవనగండ్ల ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** మామిడి రైతులు గిట్టుబాటు ధర లేక మార్కెట్ దోపిడీకి దళారుల చేతుల్లో మోసపోతున్నారు. అయితే ఈ మార్కెట్ పై ప్రభుత్వం పర్యవేక్షణ లేకపోవడం వల్ల హైదరాబాదులోని మామిడి మార్కెట్లో రైతులు దళారులు చెప్పిందే ధర అన్న చందంగా మామిడి మార్కెట్ కుదేలు అవుతుంది రైతులు మామిడికాయలు మార్కెటుకు తీసుకొస్తున్న సందర్భంలో ధర లేకపోవడం వల్ల వారు పెట్టిన పెట్టుబడికి చేతికి రాకపోవడం వల్ల కూడా తీవ్ర నష్టాలకు గురికావాల్సి వస్తుందని మామిడి రైతులు తమ ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు. ఆరు నెలల కాలంలో పండించినటువంటి పంటకు పది నిమిషాలలో మార్కెట్లో ధరలు తేల్చివేస్తున్నారు. దళారులు ప్రధానంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మామిడి పంట ఏట ఏటకు పెరుగుతున్న ధరలు మాత్రం అంతంత మాత్రంగానే ఉంటున్నాయి. అంతేకాక వాతావరణ ప్రతికూల పరిస్థితుల వల్ల మామిడి పంటలో పూత పిందె ఆశించిన స్థాయిలో దిగుబడి రాకపోవడంతో రైతులు కుదేలు అవుతున్నారు. మొత్తం ఉమ్మడి జిల్లాలో 57 వేల 344 ఎకరాలలో మామిడి తోటలు సాగులో ఉన్నాయి. ఇందులో రైతులు 17,274 అయితే ఈ సంవత్సరము దిగుబడి అంశాన్ని పరిశీలిస్తే దాదాపుగా 229386 మెట్రిక్ టన్నులు రావాలని అధికారుల అంచనా వేయడం జరిగింది. అయితే ఇవి జిల్లాల వారిగా పరిశీలన చేస్తే నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎక్కువగా 26,238 ఎకరాలలో 8298 మంది రైతులు పంటలు పండిస్తున్నారు. అదేవిధంగా వనపర్తి జిల్లాలో 11793 ఎకరాలలో 440023 మంది రైతులు పంటలు పండిస్తున్నారు. మహబూబ్‌నగర్‌లో 11080 ఎకరాలలో 2285 మంది రైతులు పంటలు పండిస్తున్నారు. గద్వాలజిల్లాలో 4930ఎకరాలలో సాగుచేస్తుండగా 1321మంది రైతులు పంటలు పండిస్తున్నారు. నారాయణపేటలో 33ఎకరాలలో 954మంది రైతులు సాగు చేస్తున్నారు.ఈవిధంగా ఉమ్మడి మహబూబ్‌నగర్‌జిల్లాలో మామిడి పంట సాగుచేస్తున్న అందులో ఈ సంవత్సరం పెద్ద మొత్తంలో మామిడి పంట మార్కెట్లోకి వస్తుంది అని అధికారులు అంచనా వేశారు. ప్రధానంగా హార్టికల్చర్ అధికారులు అంచనా వేస్తున్నట్లుగా పూత దశలో మామిడి బాగా వచ్చినప్పటికీ వాతావరణం అనుకూలించకపోవడం వల్ల డిసెంబర్ లో వచ్చినటువంటి పూత పూర్తిగా రాలిపోవడం జరిగింది. అయితే అంతకు ముందు వచ్చినటువంటి పూతలలో కొంత మేరకు పిందే ఏర్పడి కాయలు రావడం వల్ల ఇప్పటికే మార్కెట్లోకి మామిడికాయ రావడం జరుగుతుంది. పెట్టుబడి లెక్క చూస్తే దాదాపుగా ఎకరాకు 50 వేల కు పైగా వస్తుంది. ఈ రకంగా దాదాపు 8 నెలలు రైతు, కౌలు రైతు కష్టపడి తోటలను సంరక్షించుకోగా తీరా కాపు అరకొరగా రాగ పెట్టుబడి మొత్తం పెట్టి కాయ హైదరాబాద్ మార్కెట్లోకి తీసుకొని పోతే ఒక బాక్స్ రేటు 2200 పలుకుతుంది. అందులో 22 కేజీల వరకు ఉంటాయి అయితే కాయ నాణ్యతగా రావాలని చెప్పి రైతులు మామిడికాయ 200 గ్రాములు వచ్చేసరికి వాటికి కవర్లు కట్టి వాటిని జాగ్రత్తగా పరిశీలిస్తుంటారు. అయితే వాటికి ధర ఎక్కువగా వస్తుందని నాణ్యత ఉంటుందని ఆలోచనతో ఆ విధంగా చేస్తారు. అలాంటి కాయలకు 3200 బాక్స్ చొప్పున పోతాయని రైతులు చెబుతున్నారు. అంతేకాక లక్షకు 14 వేల రూపాయల చొప్పున కటింగ్ చేసి దళారులు రైతులను ముంచుతున్నారని వారు తెలిపారు. అయితే ఈ కటింగు రకరకాల శేషు విధించి కటింగ్ చేస్తారని వారు తెలిపారు. ఈ రకమైనటువంటి విధంగా పెట్టుబడులు పెట్టి అనేక కష్టాలతో మామిడి కాయలను పంట పండిస్తే తీరా సీజన్ వచ్చేవరకు రేటు లేకపోవడం వల్ల కుదేలు అవుతున్నామని తెచ్చిన అప్పులు కట్టలేక అనేక - మిగతా3లో..

**రైతు ధర్మారెడ్డి మాట్లాడుతూ ...**

ఐదు ఎకరాల తోట కౌలుకు ఇవ్వడం జరిగిందని రైతు ధర్మారెడ్డి తెలిపారు. మెయిం టెనెన్స్ ఖర్చులు అటు తర్వాత మందులు పిచికారి చేయడం వివిధ రకాల ఇబ్బందుల వల్ల కౌలుకు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. ఈసారి వాతావరణం గతంలో కన్నా భిన్నంగా ఉన్న గత రెండు మూడు నెలల కిందటనే పూతలు స్టార్ట్ అయిన వాతావరణం అనుకూలించకపోవడం వల్ల పూతలు రాలిపోవడం జరిగిందని తోటలు కూడా మెండుగా లేవని ఆయన అభిప్రాయపడ్డారు. పండ్లతోటల అధికారులు తోటలపై తగు సూచనలు సలహాలు ఇచ్చిన పంట వచ్చే సమయానికి మామిడికాయకు ధర లేకపోగా పెట్టుబడి ఇబ్బంది అవుతుందని అభిప్రాయపడ్డారు.

**కౌలు రైతు నక్క రాముడు..**

వాతావరణం మొదట అనుకూలంగా ఉన్న సెప్టెంబర్, నవంబర్ నెలలో వర్షాలు రావడం వాతావర ణం మబ్బుల తో కొమ్ముకొని ఉండటం వల్ల పూతలు సరిగ్గా రాక ఇబ్బంది పడడం జరిగిందని అటు తర్వాత అక్కడక్కడ కొన్ని చెట్లు పూతలు పగిలి పెద్దలు రావడం వల్ల జనవరి నెలలో కొన్ని కాయలు మార్కెటుకు తెంపు కొని పోవడం జరిగిందని అయితే మార్కెట్‌లో ఇప్పుడు కూడా రేటు సరిగా లేకపోవడం వల్ల కౌలు రైతుకు ఇబ్బందిగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

**కౌలు రైతు సంగేం వెంకటస్వామి...**

జనవరి ఫిబ్రవరి నెలలో మామిడికాయ మార్కెట్‌కు తక్కువగా రావడం జరుగుతుంది కానీ ఇప్పుడే రేటు తక్కువగా ఉండటం వల్ల ముందుగా వచ్చిన మామిడికాయకు ధర ఇబ్బందికరంగా ఉందని మార్కెట్‌లో ప్రస్తుతం టన్ను 2200, 1500 పోతుంది, కాయ నాణ్యతను బట్టి కూడా 3000 రూపాయలు కవరు కట్టినటువంటి కాయ ఈ రకంగా ఉండటంవల్ల పెట్టిన పెట్టుబడి కూడా రాకుండా పోతుందని ఆయన అభిప్రాయపడ్డారు, 8 నెలలు కష్టపడి మామిడి పంట పండిస్తే తీరా మార్కెటుకు పోయే వరకు మధ్య దళారీలకు వాళ్లు చెప్పిన రేటుకు ఇవ్వవలసి వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. దళారుల మోసాన్ని ప్రభుత్వం అరికట్టాలి.

# భక్తిశ్రద్ధలతో వెంకన్న రథోత్సవం
**గోవింద నామస్మరణతో మార్మోగిన పాలెం ..**

**వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**బిజినవల్లి ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** పాలెం శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన రథోత్సవం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. అర్చకులు వేదమంత్రోచ్చారణ మధ్య గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వెంకన్న స్వామి అమ్మవారి ఉత్సవ మూర్తులను ఆలయం నుంచి పల్లకీలో రథో త్సవానికి చేర్చారు. అనంతరం భక్తి శ్రద్ధలతో రథోత్సవ కార్య క్రమన్ని చేపట్టారు. ఈ కార్య క్రమంలో పాల్గొనేందుకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. భక్తుల గోవింద నామస్మరణతో ఆలయప్రాంగణం మార్మోగింది. బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక బాణా సంచా కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. రథోత్సవాన్ని ఆలయ చైర్మన్ మనుసాని విష్ణుమూర్తి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ జున్నా శేఖర్ రెడ్డి,ఈవో చిలుకూరు రంగా రావు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ పూజలు చేసి ప్రారంభించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులు గోవింద నామస్మరణ మధ్య రథాన్ని గ్రామ పురవీధుల గుండా ఊరేగించారు. విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు నిర్వహించి బహుమతులను అందించారు. కార్యక్రమాల్లో గాడి సురేందర్, సూర్య కళ, వకుల పాల్గొన్నారు అర్చకులు జ యంత్, శుక్లా, చక్రపాణి ఆలయ కమిటి మాజీ సభ్యులు సొప్పరి బాలస్వామి, గంధం వెంకటేశ్వర్లు, గాడి సురేందర్, సిబ్బంది శివకు మార్, బాబయ్య, వలంటీర్లు, కొంకలి మధు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

**పాలెం వెంకన్న రథోత్సవం లో స్వామి అమ్మవార్లు**

### అలంపూర్ నియోజకవర్గంలో
# విద్యాభివృద్ధికి కృషి చేస్తా
**కస్తూర్బా ఇంటర్ కాలేజీ భవనానికి భూమి పూజచేసిన అలంపూర్ ఎమ్మెల్యే**

**ఇటిక్యాల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** అల్లంపూర్ నియోజకవర్గంలో విద్యార్థుల భవిష్యత్తు విద్య కోసం కృషి చేస్తానని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. బుధవారం మానవపాడు మండలంలో రూ.3 కోట్ల 25 లక్షలతో కస్తూర్బా ఇంటర్ జూనియర్ కాలేజీ భవన నిర్మాణానికి అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి సహకారంతో మానవపాడు మండలంలో విద్యాభివృద్ధిలో ప్రథమ స్థానంలో ఉండే విధంగా చూస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బాలికల విద్యాభివృద్ధి కోసం కస్తూర్బా గాంధీ ఇంటర్ జూనియర్ కాలేజీ భవనానికి రూ. 3 కోట్ల 25 లక్షలు మంజూరు చేయించడం జరిగిందని, పనులు నాణ్యతగా చేపట్టి త్వరితగతిన పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. అలాగే అలంపూర్ నియోజకవర్గం విద్యాభివృద్ధిలో వెనుకబడి ఉన్నదని నియోజకవర్గంలోని ప్రతి మండలంలో విద్యార్థుల సౌకర్యం కోసం నూతన పాఠశాల భవనాలు, హాస్టల్ భవనాలు, బాలికలకు కస్తూర్బా గాంధీ భవనాలు మంజూరయ్యే విధంగా మాస్తానని ఎమ్మెల్యే వివరించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. అనంతరం కస్తూర్బా గాంధీ హాస్టల్లో విద్యార్థులకు కల్పిస్తున్న విద్యపై అడిగి తెలుసుకుని భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు వండి పెడుతున్నారా అని తెలుసుకొని భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు..

**కస్తూర్బాబా గాంధీ బాలికల ఇంటర్ కాలేజీ భవనానికి భూమి పూజ చేసిన అలంపూర్ ఎమ్మెల్యే**



**కస్తూర్బాలో భోజనాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే**

### దివ్యాంగుల
# సంక్షేమానికి కృషి
**కమిటీ సభ్యులకు**

**కలెక్టర్ విజయేంద్ర బోయి సూచన**

**కలెక్టర్ చైర్మన్‌గా దివ్యాంగుల కమిటీ ఏర్పాటు**

**మహబూబ్‌నగర్‌బ్యూరో ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** జిల్లాస్థాయి దివ్యాంగుల (పిడబ్ల్యుడి) కమిటీ బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిరబోయి ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయాల సముదాయం(ఐడిఓసి) మినీ సమావేశ హాల్‌లో నిర్వహించారు. జిల్లా స్థాయి దివ్యాంగుల (పిడబ్ల్యుడి) కమిటీ జిల్లా అధికారులు, (10) మంది దివ్యాంగులతో నిర్వహించారు. దివ్యాంగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చట్టాలకు సంబంధించి ఈ కమిటీ అమలు చేయు దిశగా కార్యాచరణ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీ పదవికాలం 2 సం॥ లకు గాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీ జిల్లా కలెక్టర్ ,చైర్మన్‌గా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ జిల్లా అధికారులు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ .శ్రీనివాసులు, డి.ఎస్. పి. జి. రమణా రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డి.డి సుదర్శన్, అదనపు డి.అర్.డి. ఓ జోజప్ప ,ఎల్.డి.ఎం. కె. భాస్కర్ డిఎంహెచ్(మెప్మా) లక్ష్మి విద్యాశాఖ ఏ.డి. కెపి. అనురాధ, నాగలక్ష్మి, పిడబ్ల్యుడి మెంబర్స్ శ్రీనివాసులు, కుమారి లక్ష్మి, కవిత, భాస్కర్, బిచ్చయ్య నాయక్, టి.మధు బాబు, యమ్. దుర్గ ప్రసాద్, కె. రాజు, ఎ. నరేందర్, ప్రేమ కుమార్, యాదయ్య, హరిణి, పారిజాత ,రజిత హాజరయ్యారు. దివ్యాంగులైన సభ్యులు సమావేశం దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# బీసీ కుల గణన ఓ తప్పుడు లెక్క
**బీసీల జనాభాను తక్కువ చేసి చూపించే కుట్ర**

**కుల గణన నివేదిక బాధ్యత పొన్నం లాంటి బీసీలకు**

**ఇవ్వకుండా ఉత్తమ్ కుమార్‌రెడ్డికి ఎలా ఇస్తారు**

**బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతకుమార్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కుల గణన నివేదికతో కాంగ్రెస్ పార్టీ బీసీలను వంచించే కుట్ర చేస్తుందని తేలిపోయిందని భాజపా రాష్ట్ర కోశాధికారి శాంత కుమార్ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా భాజపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో శాంత కుమార్ మాట్లాడారు. మూడు కోట్ల 92 లక్షల జనాభాను మూడు కోట్ల యాభై లక్షలుగా తక్కువ చేసి చూపించడంలో ఆంతర్యమేమిటి అన్నారు. స్థానిక సంస్థల పోరులో ఎలాగైనా నెగ్గుకు రావాలనే కపట బుద్ధితో బీసీల జనాభాను తక్కువ చేసి చూపిస్తూ తద్వారా బీసీ రిజర్వేషన్లను తగ్గించవచ్చనే కుట్రకు కాంగ్రెస్ పార్టీ తెర లేపిందన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను అమలు చేసామని చెప్పుకోవడానికి మాత్రమే ఈ నివేదికను బహిర్గతం చేశారన్నారు. బీసీ కులగణన నివేదిక బాధ్యతను పొన్నం ప్రభాకర్ లాంటి బీసీ నాయకులకు ఇవ్వకుండా అగ్ర కులస్తుడైన ఉత్తమ్‌కుమార్ రెడ్డికి ఎలా ఇస్తారన్నారు. బీసీల కులగణనలో ముస్లిం మతస్తులను ఎలా చేరుస్తారన్నారు. క్రైస్తవులు, అగ్రకులాల్లోని ఈ బీసీలు బీసీ కుల గణనలో ఎందుకు చేర్చలేదన్నారు. ఇది ముమ్మాటికి రాష్ట్రంలోని బీసీ వర్గాలను రాజ్యాధికారానికి దూరం చేసే కుట్రలో భాగంగా పకడ్బందీ వ్యూహంతో కాంగ్రెస్ ఆడిన కపట నాటకమన్నారు. కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదవాడికి అండగా నిలిచిందన్నారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి రూ. 3 లక్షల నుండి రూ. 5 లక్షలకు పెంచిందన్నారు. సూక్ష్మ, లఘు పరిశ్రమలకు రూ. 10 కోట్ల వరకు రుణాలు పెంపుదల చేసినట్లు తెలిపారు. సామాన్యుల కొనుగోలు శక్తిని పెంచే దిశవైపుగా రూ. 12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు కల్పించినట్లు తెలిపారు. దేశంలో మొట్టమొదటిసారిగా జాతీయ బీసీ కమిషన్ ను ఏర్పాటు చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదన్నారు. చట్టసభల్లో మహిళలకు 50 రిజర్వేషన్ వైపుగా అడుగులు వేసింది కూడా తమ ప్రభుత్వమే అన్నారు. సమీప భవిష్యత్తులో బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పన వైపు కూడా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలు బీసీలను అడుగడుగున వంచించాయన్నారు. బీసీలు రాబోయే ఎన్నికల్లో ఇరుపార్టీలకు బుద్ధి చెప్పే విధంగా సంసిద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో భాజపా మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అచ్చు గట్ల అంజయ్య, నాయకులు నంబిరాజు, కౌకుంట్ల ఆంజనేయులు, పిల్లి సూర్యనారాయణ, శ్రీకృష్ణ, నీరంజన్, మఠం మయూర్నాథ్, జెట్టం మహేష్ పాల్గొన్నారు.

**మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కోశాధికారి శాంతి కుమార్**

## రాష్ట్ర రైల్వే అభివృద్ధికి నిధులు

**కొత్తకోట ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** తెలం గాణ రాష్ట్రానికి రైల్వే నిధుల క్రింద 537 కోట్లు కేటాయించినందు కు సంతోషం వ్యక్తం చేస్తూ కొత్తకోట బిజెపి నాయకులు హర్షం వ్యక్తం చేశా రు. బుధవారం కొత్తకోటలోని స్వామి వివేకానంద విగ్రహం దగ్గర భారత ప్రధాని నరేంద్ర మోడీ, భారత ఆర్థిక శాఖ మంత్రివర్యులు నిర్మల సీతారా మన్‌ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు భరత్ భూషణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి 1.5 లక్షల కోట్ల వడ్డీ లేని రుణం ఇచ్చినప్పటికీ కాంగ్రెస్, కమ్యూనిస్టులు ధర్నాలు, రాస్తారోకోలు చేయడం సిగ్గుచేట న్నారు. ఉద్యోగులకు, మధ్యతరగతి వ్యాపారులకు, ఏటా 12 లక్షల ఆదాయం ఉన్నవారికి ఇన్ కమ్ టాక్స్ రద్దు చేసినందుకు, ఆ వర్గాల ప్రజలు హర్షం తెలుపుతుంటే, కాంగ్రెస్ కపట నాటకాలతో ఆందోళనలు చేస్తున్నారని విమర్శించారు. 2025-2026 బడ్జెట్ ను దేశంలోని ఆర్థిక నిపుణులు, మేధావులు అభినందిస్తుంటే, కచ కారులకు ఇది నచ్చడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నవీన్ కుమార్ రెడ్డి, దాబా శ్రీనివాస్ రెడ్డి, పబ్బా నరేందర్ గౌడ్, అమరేందర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, ఆవుల రవి, కోటీశ్వర్ రెడ్డి, స్టార్ బాలు, పీజీ మహేష్ , పి.రాఘవేందర్ రెడ్డి, బుచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

## మార్కెట్ యార్డును సందర్శించిన జిల్లా కలెక్టర్

**వనపర్తిటౌన్ ఫిబ్రవరి5 ప్రభాతవార్త :** జిల్లాలో వేరుశనగ రైతుల ఇబ్బందు లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చెప్పారు. బుధవారం చిట్యాల సమీపంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డును కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మా ర్కెట్ యార్డుకు నిత్యం ఎంతమంది రైతులు వేరుశనగ పంటను తీసుకొస్తు న్నారు, వారికి ఏ విధమైన ధర లభి స్తుందని మార్కెటింగ్ అధికారిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ వేరుశనగ అమ్మకంలో ఏమైనా ఇబ్బందు లు ఉన్నాయా అని అడిగారు. రైతులు బదులిస్తూ వాతావరణం అనుకూలించక ఈ ఏడాది వేరుశనగ నాణ్యత లోపించిందని, తమకు మంచి ధర దక్కడం లేదని, తమ పంటకు మంచి ధర కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. గత ఏడాది వనపర్తి మార్కెట్ యార్డులో వేరుశనగకు మంచి ధర లభించిందని, అదే మాదిరి ఈ ఏడాది కూడా మంచి ధరకు కొనుగోలు చేస్తే తమకు మేలు జరుగు తుందని రైతులు కలెక్టర్‌కు విన్నవించారు. కలెక్టర్ స్పందిస్తూ వేరుశనగ రైతుల ఇబ్బందులను, వారికి మంచి ధర కల్పించే అంశంపై ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, ఇతర అధికారులు, రైతులు, ట్రేడర్లు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

వేరుశనగ రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## కాంట్రాక్టు ఉద్యోగులకు తక్షణమే వేతనాలు చెల్లించాలి

**ఆత్మకూరు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు తక్షణమే వేతనాలు చెల్లించాలని ఏఐటియుసి వనపర్తి జిల్లా సంఘం అధ్యక్షులు శ్రీహరి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం రోజు ఆత్మకూరులోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో కాంట్రాక్ట్ వర్కర్స్ చెల్లించాల్సిన తొమ్మిది నెలల వేతనాలను తక్షణమే చెల్లించాలని ఆసుపత్రి ఆవరణలో కొంతసేపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న వర్కర్లకు సంబంధిత కాంట్రాక్టర్లు వేతనాలు చెల్లించకుండా వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఈ విషయంపై ఆయా జిల్లా వైద్యాధికారులకు పలుమార్లు విజ్ఞప్తులు చేసిన పట్టించుకోవడంలేదని ఆయన తీవ్ర స్థాయిలో ఆరోపించారు. గత శాసనసభ ఎన్నికల సమయంలో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ రైతు చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చినప్పటికీ నేటికీ నెరవేర్చకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారి స్పందించి తొమ్మిది నెలల పెండింగ్లో ఉన్నటువంటి వేతనాలను తక్షణమే చెల్లించాలని లేనిపక్షంలో నిరవధిక ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు ఉద్యోగులు పార్వతమ్మ, బాలకృష్ణమ్మ తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

## బాలికలు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

**జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి**

**గద్వాల ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** ధరూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితాదేవి విద్యార్థులతో సమావేశమాయ్యారు. ఈసందర్భంగా బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ వి ద్యార్థులు అందరూ క్రమశిక్షణతో మె లగాలని, బాగా చదివి మంచి మార్కు లతో ఉత్తీర్ణత సాధించి ఉన్నత లక్ష్యా లను ఎంచుకోవాలని సూచనలు చేశా రు. వాటిని చేరుకునేందుకు పట్టుదల తో చదవాలన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఏవైనా సమస్యలు ఉంటే రాత పూర్వ కంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకి తెలియజేయాలన్నారు. బాలికలు అందరూ బాల కార్మిక చట్టాలు, బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కలిగి ఉండా లని విజ్ఞప్తి చేశారు. అలాగే తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా వినడం, చదవడం, రాయడంపై దృష్టి పె ట్టాలన్నారు. ఎవరు కష్ట పడుతతారో వారే మంచి మార్కులు సాధించి, ఉన్నత శిఖరాలను అధిరో హిస్తారన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాలికలు స్వయం సమృద్ధి సాధించాలంటే చదువు ముఖ్యమని, అలాగే బాల్య వివాహాలు చట్టరిత్య న్యాయ మని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గోమతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న గంట కవితాదేవి

## సగర సంఘం అధ్యక్షుడిగా సూర ప్రభాకర్

**వనపర్తిక్రైమ్ ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** పెద్దమందడి గ్రామ నూతనసగర సం ఘం అధ్యక్షులుగా సూర ప్రభాకర్ సా గర్, ఉపాధ్యక్షులుగా కే.విష్ణు సాగర్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పెద్దమందడి గ్రామ సగర సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సంఘం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. అనం తరం సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో రాధా కృష్ణ, ఆవుల రాజు, సూర శ్రీనివాసులు, సూర గోపాల్, లోకేష్, కుడుకుంట్ల రవి, సూర గోవర్ధన్, ఆవుల రవి, కుడు కుంట్ల శేఖర్, సూర పరందాములు, గడ్డపార సత్యనారాయణ, మోడల ప్రవీణ్ సాగర్, బజారు బాలరాజు, క్యాసాని శివ సాగర్, మొత్కూల విష్ణుసాగర్, కుడుకుంట్ల ప్రసా ద్, కుడుకుంట్ల శ్రీనివాసులు, సూర జానకి రాములు, బజారు రవి, రాకేష్, ఎంఎస్. బాబు, బాను, సాయికిరణ్, క్యాషియర్ సతీష్, రాహుల్, శ్రీను, చరణ్ సాగర్, అజయ్, తరుణ్ సాగర్, మన్నెం కొండ రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

## చాణక్య టాలెంట్ స్కూల్లో ఉచిత వైద్య శిబిరం

**సీజనల్ వ్యాధులకు మందులు అందజేత**

**నవాబుపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని చాణక్య టాలెంట్ స్కూల్‌లో రవి చిన్నపిల్లల వైద్యశాల రవి ఫౌండేషన్ మహబూబ్‌నగర్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరము నిర్వ హించటం జరిగింది. ఈ కార్య క్రమానికి ప్రముఖ చిన్న పిల్ల ల వైద్య నిపుణులు డా. శేఖ ర్ ముఖ్య అతిథిగా విచ్చేసి చిన్నపిల్లలు ఈ సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గు రించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 350 మంది విద్యార్థులు విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితం గా మందులను అందజేశారు. ఈ సందర్భంగా చాణిక్య టాలెంట్ స్కూల్ సందీప్ సునీల్ మా ట్లాడుతూ డా. శేఖర్‌కి రవి చిన్న పిల్లల ఆసుపత్రి వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనేక మంది తల్లిదండ్రులు మాట్లాడుతూ ఉచిత క్యాంపు వారికి ఎంతో ఉపయోగకరంగా ఉందని, పిల్లల ఆరోగ్య విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి పూర్తిగా తెలుసుకున్నామని వారి యొక్క ఆనందాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రవిచిన్న పిల్లల డాక్టర్. మోనిక సిబ్బంది రవి ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

# కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ మేరకు కుల గణన, ఎస్సీ వర్గీకరణ

**కుల గణన సర్వే, ఎస్సీ వర్గీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపిన సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసిన జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య, మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్**

**గద్వాల ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ మేరకు కుల గణన, ఎస్సీ వర్గీకరణ జరిగిందని, ఇదీ కాంగ్రెస్ మా ర్క్ విజయమని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ లు అన్నారు. మంగళవారం అసెంబ్లీలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో మంత్రివర్గం ఆమోదం తెలుపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గద్వాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి, సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ బిసి,ఎస్సీ కులాల నాయకులతో కలిసి పాలభిషేకం చేశారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాని కి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సరిత తిరుపతయ్య మాట్లాడుతూ బీసీలపై బిఆర్ఎస్ కు ఉన్న చిత్తశుద్ధి ఏమైందని, గతంలో ఒకరోజు సర్వే చేసి నివేదిక బయట పెట్టని బిఆర్ఎస్ నాయకులు ఈరోజు బిసి కులగణనపై మాట్లాడుతారని సరిత, బీఎస్ కేశవ్ లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కుల గణన, ఎస్సీ వర్గీకరణ సాహసోపేత నిర్ణయమని పేర్కొన్నారు. ఇప్పటికైన బిఆర్ఎస్ నేతలు అవాకులు, చెవాకులు మాట్లాడటం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ టిపిసిసి నాయకులు గంజిపేట్ శంకర్, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జమ్మిచేడు ఆనంద్, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి, మధుసూదన్ బాబు, అమరవాయి కృష్ణారెడ్డి, అల్వాల రాజశేఖర్ రెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, డి.ఆర్.శ్రీధర్, భాస్కర్ యాదవ్, సురేష్, మహేష్, పాతపాలెం ఆనంద్ గౌడ్, టీఎన్ఆర్ జగదీష్, రాము యాదవ్, కృష్ణయ్య గౌడ్, పటేల్ శ్రీనివాసులు, కౌసర్ బేగ్, దినేష్, కరాటే సత్యం, బి.ఆర్.ఇమ్మనేయిల్, యువజన కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ కే ఎం ఎస్ యేసు, కోళ్ల నర్సింహులు, సంకటి రాజేష్ కుమార్, సతీష్, రవీందర్ రెడ్డి, ధోని ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ చైర్మన్‌లు సరిత, కేశవ్‌లు

కొత్తకోటలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కుల గణన దేశానికి ఆదర్శం**

**మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్**

**కొత్తకోట ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన కుల గణన దేశానికి ఆదర్శమని ఇది చారిత్రాత్మక మైన ఘటమని మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ అన్నారు. బుధవారం కొత్తకోటలోని గాంధీ విగ్రహం దగ్గర రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డిల చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు కోసం రాహుల్ గాంధీ దూరదృష్టి కి ఇదొక నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మడమ తిప్పదని ఇచ్చిన మాట ప్రకారం 50 రోజులలోనే ప్రతిష్టాత్మకంగా కుల గణన సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి అసెంబ్లీలో ప్రవేశపెట్టడం దేశ చరిత్రలో ఒక చరిత్రాత్మకమైన విషయమని అన్నారు. సమగ్ర సర్వే వల్ల కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు వస్తుండడంతో ప్రతిపక్ష పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు. కుటుంబ సమగ్ర సర్వేలో పాల్గొనలేని కెసిఆర్, కేటీఆర్, హరీష్‌రావు లకు కులగనలపై మాట్లాడే అర్హత లేదని విమర్శించారు. బిఆర్ఎస్ నాయకులు కులగణనను పక్కదారి పట్టించడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గొల్లబాబు, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బోయోజ్, మండల పార్టీ అధ్యక్షుడు బీచ్‌పల్లి యాదవ్, పట్టణ అధ్యక్షుడు మేస్త్రి శ్రీనివాసులు, కిసాన్ సెల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మండల కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, సలీం ఖాన్, శేఖర్ రెడ్డి, మిషేక్, వెంకటేశ్వర్ రెడ్డి, జే సుభాష్, పెంటన్న యాదవ్, నరేందర్ సాగర్, సురేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కరటి శ్రీనివాసులు, జెకె రాజ్, భాస్కర్, శేఖర్ రెడ్డి, మాసన్న, శివరాములు యాదవ్, లతీఫ్, ముస్తఫా, ఏజాస్, ముస్తఫా, బాలరాజు యాదవ్, శ్రీకాంత్, ఆమడబాకుల మన్యం, పాలెం బాలరాజు, సుజ్ఞానం, భాస్కర్, క్రాంతి, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

## చట్ట బద్ధత కల్పించకుండా బిసిలను మోసం చేసిన కాంగ్రెస్

**వనపర్తిక్రైమ్ ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ జనాభాలో 50శాతం పైగా ఉన్న బి.సిలకు అంతే శాతం సీట్లు కేటాయిస్తామని చెప్పి 14 నెల లుగా ఊరించి ఇప్పుడు ఆదరాబాదరాగా సర్వే నిర్వహించి 42 శాతంగా తేల్చడాని బి.సిలను మరోసారి మోసం చేయడానికే అని పట్టణఅధ్యక్షులు జిల్లా బి.ఆర్.ఎస్ మీడియా కన్వీనర్ పి.రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్ ఆరోపించారు. బుధవారం వనపర్తి పట్టణ కేంద్రంలోనీ మాజీ మంత్రి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కె.సి.ఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 1.85 కోట్లు ఉన్న రాష్ట్ర జనాభా ఇప్పుడు 1.64 కోట్లకు తిరోగమన దిశలో ఉండడ మంటే ఇది కాంగ్రెస్ కుట్రే అని తేల్చారు.కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.సిల ఓట్లు కొల్లగొట్టడానికి బి.సిల పట్ల ప్రేమ ఒలకబోస్తూ అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించకుండా కేంద్రం మీదికి నెపం నెట్టి కాంగ్రెస్ చేతులు దులుపుకున్నారు. అని అశోక్ దుయ్యబట్టారు. కేవలం 96 శాతం సర్వే జరిగింది అని చెబుతున్న ప్రభుత్వం నిజాలను దాచిపెట్టి సభను తప్పుదోవ పట్టించిందని పట్టణ ప్రాంతాలలో 35 శాతం మాత్రమే ప్రజలు వివరాలు నమోదు చేసుకున్నారని ఇన్ని తప్పుల తడకలు పెట్టుకొని ఏట్లా బి.సిల జనాభా శాతం 42శాతం అని తెలుస్తారని ప్రశ్నించారు.కాంగ్రెస్‌పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం బి.సి.జనాభా లెక్క తేల్చి చట్టబద్ధత కలిపించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని పి.రమేష్ గౌడ్ ,నందిమల్ల అశోక్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం 20 శాతం మిగిలిపోయిన బి.సి.జనాభా లెక్కించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశములో మాజీ కౌన్సిలర్ కంచె రవి,గౌడ్‌నాయక్,స్టార్ రహీమ్,చిట్యాల రాము,తోట శ్రీను,వజ్రాల రమేష్ తదితరులు ఉన్నారు.

విలేకరుల సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

## జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం

**ఆత్మకూరు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జర్నలి స్టుల సమస్యల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సం ఘం ఐజేయు అనుబంధ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఒత్తిడి చేయనున్నట్లుగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు గౌడ్ అన్నారు. ఈ మేరకు బుధవారం రోజు ఆత్మకూరులోని ప్రభు త్వ అతిథి గృహంలో జరిగిన అమరచింత ఆత్మకూరు మండలాల జర్నలి స్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇప్పటికే జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇది కలిసి నివేదికను అందజేశామని అందులో భాగంగానే ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రతి జర్నలిస్టుకు ఉచిత విద్య, ఉచిత వైద్యం తోపాటుగా ఉండేందుకు ఇల్లు మంజూరీ చేయించేందుకు తాము తీవ్ర స్థాయిలో ప్రయత్నిస్తున్నట్లుగా ఆయన తెలిపారు. ఉమ్మడిరాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై పోరాడేది కేవలం ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ మాత్రమేనని ఆయన అన్నారు. భవిష్య త్తులో సమస్యల సాధన కోసం ఐజేయూ పిలుపుమేరకు ఆందోళన కార్యక్రమాలలో పాల్గొనేందుకు జర్నలిస్టుల సిద్ధంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు పూర్ణారెడ్డి మాజీ జాతీయ కౌన్సిల్ సభ్యులు బాలస్వామి, విజయ్ ,మాధవ రావు, తదితరులతో పాటుగా ఉమ్మడి ఆత్మకూర్ అమరచింత మండలాలకు చెందిన విలేకరులు పాల్గొన్నారు.

ఆత్మకూరులోని ప్రభుత్వ అతిథిగృహంలో మాట్లాడుతున్న ఐజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు గౌడ్

## డిగ్రీ పట్టా ఉంటే పి.ఎల్.ఐ పాలసీ

**గద్వాల్ తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు ఎల్ సైదా నాయక్**

**గద్వాల ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**డిగ్రీపట్టా ఉంటే పి.ఎల్.ఐ పోస్టల్ లైఫ్‌ఇన్సూరెన్స్ పథకం వర్తిస్తుం దని, తపాలా జీవిత బీమాతో ధీమాగా ఉండవచ్చని గద్వాల అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ ఎల్.సైదానాయక్ తెలిపారు. ఈసదవకాశాన్ని డిగ్రీపట్టా బద్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపా రు.బుధవారం ఆయన పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకానికి సంబంధించిన అంశాలపై మీడియాతో మాట్లాడారు.19సంవత్సరాల నుంచి 55సంవత్సరాల వయసుమధ్య గల ప్రతి పట్టభద్రుడు తపాలా జీవిత భీమా పాలసీని పొందవచ్చు అని అన్నారు. పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ 141 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగస్తులతో పాటుగా పట్టభద్రులు కూడా పి.ఎల్.ఐ పాలసీని పొందవచ్చు అని అన్నారు. పి.ఎల్.ఐ పాలసీ ప్రారంభ సమయంలో ఆర్మీ వారితో మొదలై కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులతో పాటుగా ఎయిడెడ్ ఉద్యోగులు మాత్రమే పాలసీలు చేసే వీలున్నది. కానీ ఇప్పుడు డిగ్రీ పట్టభద్రులకు కూడా ఈ అవకాశం వచ్చిందన్నారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ పొందవచ్చు అని అన్నారు. డిగ్రీ పట్టభద్రులు మినిమం పాలసీ వ్యాల్యూ రూ. 20,000/- నుంచి గరిష్టంగా రూ. 50,00,000/- వరకు పాలసీ పొందవచ్చు అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండి కనీస విద్యార్హత ఉన్నవారు కూడా గ్రామీణ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ 10 లక్షల రూపాయల వరకు పాలసీ చేసుకోవచ్చని అన్నారు. సహజ సిద్ధంగా, ప్రమాదవశాత్తు సంభవించే ఎటువంటి మరణాలకైనా ఈ తపాలాశాఖ పాలసీ సేవలు వర్తిస్తాయన్నారు. పూర్తి సమాచారం కోసం దగ్గరలో గల తపాలాశాఖ కార్యాలయం వారిని సంప్రదించవచ్చన్నారు. గద్వాల జిల్లా పరిధిలోగల పట్టభద్రులు (డిగ్రీ హెల్డర్స్) గ్రామీణులు పోస్టల్ శాఖ వారి ఈ పథకాలు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సహాయ పర్యవేక్షకులు సైదానాయక్

## వీపనగండ్ల మండలానికి రూ.2కోట్ల 27లక్షల ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు

**వీపనగండ్ల ఫిబ్రవరి5 ప్రభాతవార్త :**ఎస్సీ సబ్‌ప్లాన్ కింద వీపనగండ్ల మండలానికి రెండు కోట్ల 27లక్షల రూపా యలు డ్రైనేజీ సిసిరోడ్లకోసం మంజూరుఅయినట్లు వీపనగండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోదాల బీరయ్య యాదవ్, సంగినేనిపల్లి మాజీ ఎంపీటీసీ ఇంద్రకంటి వెంకటేష్ ,రవీందర్ రెడ్డి ,మహేష్ నాయుడు తెలిపారు. కనెక్టివ్ రూరల్‌రోడ్స్ (సి.ఆర్.ఆర్) గ్రామాలఅభివృద్ధి కోసం 14గ్రామపంచాయతీలకు డ్రైనేజీ సిసిరోడ్లకు మంజూరు చేసినటువంటి రాష్ట్ర ఎక్సైజ్ ,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో మంజూరి జరిగినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మంజూరు చేసిన ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. వివిధ గ్రామాలకు మంజూరు అయినటువంటి నిధులు వీపనగండ్ల డ్రైనేజీ సిసి రోడ్ల కోసం 25 లక్షలు ,తూముకుంట 20 లక్షలు ,బొల్లారం 20 లక్షలు ,గోపాలదిన్నె 20 లక్షలు ,గోవర్ధనగిరి 15 లక్షలు, కల్వరాళ్ల 26 లక్షలు ,పుల్గర్ 40 లక్షలు ,రంగవరం 4 లక్షలు ,సంపత్ రావు పల్లి 15 లక్షలు ,సంగినేనిపల్లి 20 లక్షలు ,వల్లభాపురం 22 లక్షలు మంజూరి అయినట్లు వారు తెలిపారు. అయితే ఈ రోడ్లు కనెక్టివ్ రూరల్ రోడ్స్ ఫండ్స్ ద్వారా నిధులు మంజూరు కావడం జరిగిందని వీటిని ఎస్సీ సబ్ ప్లాన్ కింద మంజూరు చేయడం జరిగిందని వారు తెలిపారు.

గోదల బీరయ్య యాదవ్

## ఏఆర్ కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేటు

**విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు: జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి క్రైమ్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా సాయుధ దళ కార్యాలయం (ఆర్మ్ రిజర్వ్) విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఏ ఆర్ కానిస్టేబుల్ డి,రవికుమార్, పిసి నెంబర్ 2985 పై సస్పెన్షన్ వేటు పడింది. కానిస్టేబుల్ రవికుమార్ పై పెబ్బేరు పోలీస్టేషన్లో ఒకటే రోజు మూడు (3) క్రిమినల్ కేసులు నమోదు అయినందున నిర్లక్ష్యంగా, దుష్ప్రవర్తనతో వ్యవహరిస్తే సస్పెండ్ చేస్తున్న ట్లు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఉత్తర్వులు జారీ చేశారు. ఏ ఆర్ కానిస్టేబుల్ రవికుమార్ క్రమశిక్షణకు మారుపేరు కలిగిన పోలీసు శాఖలో పనిచేస్తూ మూడు క్రిమినల్ కేసులలో పాల్గొనడం ద్వార పెబ్బేరు పోలీస్టేషన్‌లో కేసులు నమోదు చేశారు. ఈ విషయాన్ని ఎస్పై ఉన్నత అధికారులకు తెలియజేశారు.ఈవ్యవహారంపై కొత్తకోట సిఐని విచారణ అధికారిగా నియమించారు. జిల్లా ఎస్పీకి విచారణ నివేదికను అందజేశారు.కొత్తకోట సీఐ నివేదిక ఆధారంగా పోలీసుక్రమశిక్షణ చర్యలకు విరు ద్ధంగా వ్యవహరించినట్లు విచారణలో వ

## మార్కెట్ దోపిడీకి గురౌవుతున్న మామిడి రైతులు

మొదటి పేజీ తరువాయి భాగం..

ఇబ్బందులు పడుతున్నామని కౌలు రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వంమార్కెట్ పై దృష్టి సారించిమామిడి రైతుకు గిట్టుబాటు ధరను కల్పించ వలసిన అవసరం ఎంతైనా ఉందని రైతులు అంటున్నారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మామిడిపంటలు ఏరకంగా పండించాలి అనేఅంశంపై రైతులకు సూచనలు సలహాలు ఇస్తున్న ప్పటికీ వాతావరణం అనుకూలించకపోవడం వల్ల పంటల దిగుబడి సరిగ్గా రాకపోవడం జరుగు తుందని రైతులు అంటున్నారు. అయితే మామిడి పంట గాలిలో దీపం మాదిరిగా అయింది అని కోత దశకు వచ్చి పెట్టిన పెట్టుబడి చేతికి వచ్చేవరకు నమ్మకం లేదని ఈ ప్రాంతంలోని రైతులు అంటున్నారు. మామిడి కాయలను ఇతర దేశాలకు ఎక్స్పోర్ట్ చేయాలని అధికారులు సూచనలు సలహాలుఇస్తున్నప్పటికీ అవికోతదశకు వచ్చినప్పటికీ ఎవరూదానిమీద రావడం లేదని అంటు న్నారు. ఈ రకంగా అధికారులు జోక్యం చేసుకొని కూడా మార్కెట్ దళారీ చేతుల్లో మామిడి రైతులకుగిట్టుబాటు ధరఇచ్చి రక్షించవలసిన అవసరం ఎంతైనా ఉంది అని రైతులు కోరుతున్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

ఉంచాలనే లక్ష్యంతో ముందుకు పోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యు.శాంత, సిస్టర్ ట్రీసా, అల్లమ్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు, భాను ప్రకాష్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు కిరణ్, కృష్ణకాంత్ రెడ్డి, లీడర్ రఘు , డీలర్ రఘు, మాజీ కౌన్సిలర్లు వి.ప్రశాంత్, చిన్న, తిరుమల వెంకటేష్ పాల్గొన్నారు.

## పురపాలికలో సోమ, గురువారాల్లో రెవెన్యూ మేళా

### పన్నుల చెల్లింపు ఇతర సమస్యల పరిష్కారానికి నూతన శ్రీకారం

**వనపర్తి టౌన్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లింపులు,రివిజన్ పిటిషన్స్ సహాఇతర సమస్యల పరిష్కారానికి సోమ, గురు వారాల్లో రెవెన్యూ మేళా నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెవెన్యూ మేళా ద్వారా ప్రజలకు అనేక రకాల సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు.మున్సిపాలిటీల పరిధిలో ఆస్తి పన్ను, నీటి పన్ను చెల్లిం పులు, ఇతర సమస్యలకు పరిష్కారం పొందవచ్చని చెప్పారు. ఈ మేళా ద్వారా ప్రజలు ఎవరైనా రివిజన్ పిటిషన్స్ ఉంటే కూడా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. ప్రాపర్టీ పేరు మార్పు గాని, మ్యూటేషన్ సేవలు గాని, ఇంటి నంబర్ కేటాయింపు లేదా మార్పు వంటి మొదలైన సేవలు పొందవచ్చని విజ్ఞప్తి చేశారు. సోమ, గురువారాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మున్సిపాలిటీ కార్యాలయాల్లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇందుకోసం మున్సిపల్ కమిషనర్లు సిబ్బంది అందుబాటులో ఉంటారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## వట్టెంలో భూ సేకరణపై గ్రామసభ

**బిజినేపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం భూసేకరణ యూనిట్ 2 సంబంధించి బుధవారం పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏ యాదగిరి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో భూములు కోల్పోయే రైతులతో సమావేశం నిర్వహించారు. 2013 భూసేకరణ చట్ట ప్రకారం ప్రభుత్వం భూములు కోల్పోయే రైతులకు పరిహారం చెల్లిస్తుం దని రైతులకు సూచించారు. గతంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు కోల్పోయామని ప్రభుత్వం కేవలం ఎకరానికి రూ.10 లక్షలు మాత్రమే చెల్లించిందని మార్కెట్ విలువను దృష్టిలోపెట్టుకొని తమ భూములకు నష్టపరిహారం అందించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను కోరారు. ప్రభుత్వం గుర్తించిన 22.30 ఎకరాలకు గాను పట్టా భూములకు పక్కనే ఉన్నా ప్రభుత్వం భూముల గుండా కాలువలు తీసుకువెళ్లాలని అందుకోసం తిరిగి సర్వే చేసేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు. రైతుల విన్నపాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూచించారు. గ్రామసభలో రైతుల ద్వారా అంగీకార పత్రాలను అధికారులు తీసుకున్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్రీరాములు డిటి ముబీనా పంచాయతీ కార్యదర్శి, అతినారపు మల్లేష్ రైతులు ఉన్నారు.

రైతులతో మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యాదగిరి

## పిఎం నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బుధవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల పోచమ్మ చౌరస్తాలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు తోళ్ళ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన బడ్జెట్లో గడప గడపకు చేరే విధంగా బడ్జెట్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిందని, ప్రతి పేదవానికి పథకాలు నేరుగాచేరే విధంగా బడ్జెట్ పెట్టడం జరిగిందని, 50 సంవత్సరాల నుంచి పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఈనాడు పేద ప్రజపైన, పేదలకు అవసరాన్ని బట్టి బడ్జెట్ కేటాయించిన దాఖలాలు లేవని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ ఇస్లావత్ శ్రీను నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు తోళ్ళ మహేష్‌యాదవ్, బిజెపి జిల్లా కార్యదర్శి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ ఇస్లావత్ శ్రీను నాయక్, జిల్లా కార్యదర్శి కుందేళ్ళ సైదులు యాదవ్, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## టిషాట్ సిఇఓను సన్మానిస్తున్న డిసిసిబి డైరెక్టర్

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** టిషాట్ సిఇఒ బోధన పల్లి వేణుగోపాల్‌రెడ్డిని బుధవారం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ సత్తు భూపాల్ రావు, సంఘ సిఇఒ కొత్త రవీందర్‌రావులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. టిషాట్ సిఇఒగా మొట్ట మొదటి సారిగా ఉప్పునుంతల సహకర బ్యాంకుకు రావడంతో ఆయనను సన్మానించి ప్రత్యే కంగా అభినందనలు చెప్పారు.వారితో పాటు బ్యాంకు సిబ్బంది శేఖర్‌రెడ్డి, శంకర్, మల్లయ్య, రజిత, శోభ, రాముడు, చిన్ను తదితరులు ఉన్నారు.

## వైభవంగా శివ స్వాముల మహా పడిపూజ

**కోయిలకొండ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దమాయపల్లి గ్రామంలో బుధవారం కురువ పెద్ద వడన్న లక్ష్మమ్మ దంపతుల కుమా రుడైన బాలరాజ్ స్వగృహంలో బుధ వారం జ్యోతి ర్లింగాల ద్వాదశి మహా పడిపూజ కార్యక్రమం అత్యంత వైభవో పేతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. మహా పడిపూజ కార్యక్రమానికి శివ స్వాముల గురుస్వామి కనాయపల్లి శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా స్వామి వారిని అలం కార ప్రాయంగా తీర్చిదిద్ది నైవేద్యం, అభిషేకం సమర్పించి శ్రీమల్లికార్జునస్వామి భ్రమ రాంబదేవిలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. వడన్న లక్ష్మమ్మ దంపతుల స్వగృ హములో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమానికి మండలం నుంచి శివ స్వాములు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామి వారి సన్నిధిలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. శివ స్వాములంతా ఆడి పాడుతూ, భజన సంకీర్తనలతో శివనామస్మరణ జపించడంతో ఆప్రాంతమంతా శివ నామస్మరణతో మారుమోగి పోయింది. మహాపడిపూజ కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు వినయ్ కుమార్, హోటల్ యాదయ్య, పారుపల్లి రవికుమార్, దమాయపల్లి సత్యం, గార్లపాడు చంద్రశేఖర్,కృష్ణ ప్రభ, పిరాజు, నర్వ రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్స్ పంపిణీ

**పెబ్బేరు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలోని ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ బాలుర, బాలికల పాఠశాలలో పదో తరగతి చదు వుతున్న విద్యార్థులకు పెబ్బేరు రెండవ వార్డు మాజీ కౌన్సిలర్ అక్కమ్మ, జిల్లా సెక్టోరియల్ అధికారి యుగంధర్, ఎంఈఒ జయరాములు, ప్రధానోపాధ్యా యులు ఏ. విష్ణువర్ధన్ రావు, విజయలక్ష్మి బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సామాజిక కార్యకర్త అక్కమ్మ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, చదువు పట్ల ఆసక్తితో ప్యాడ్స్ వితరణ ప్రకటించడం హర్షనీయం అని అన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో చక్కని ప్రతిభ కనబరచాలని కోరారు. కాగా ఈ సందర్భంగా రోట్ల భద్రత వారోత్సవాల స్లోగన్స్ తో కూడిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి పంపిన కరపత్రాలను విద్యార్థులతో ప్రమాణం చేయించి అందజేశారు. సమావేశంలో ఉపాధ్యాయులు శ్రీవిద్య, సుదర్శన్, రంగారెడ్డి, నరసింహ గౌడ్, డి కృష్ణయ్య, మన్నెమ్మ, బీసన్న, ఇంద్రారావు, జయ, విద్యార్థులు పాల్గొన్నారు.



## విద్యార్థులు తమ లక్ష్య సాధనకై ముందుకు సాగాలి

### వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి క్రైమ్ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** విద్యార్థులు తమ లక్ష్య సాధనకు ముందుకు సాగాలి. స్కూల్ దశ నుండే గొప్ప వ్యక్తులకు సంబంధించిన మంచి పుస్తకాలు చదవడం అలవ ర్చుకోవాలని,అలాగే మంచి స్నేహితులను కూడ ఎంపిక చేసుకోవడం అవసరం అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ విద్యా ర్థులకు సూచించారు. బుధవారం వనపర్తి పట్టణంలోని చాణక్య స్కూల్‌యాజమాన్యం ఆహ్వానం మేరకు పాఠశాలను సందర్శించి విద్యార్థులతో జిల్లా ఎస్పీ ఇంటరాక్ట్ సెక్షన్ నిర్వ హించి విద్యార్థులకు ఉన్న సందేహాలను తీర్చడంతో పాటు లక్ష్యాన్ని ఎలా చేరాలో పలు సూచనలు చేశారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత విజయాలను అందుకోవడానికి గొప్ప గొప్ప విజయాలు సాదించిన వారి చరిత్రలను, వారికి సంబంధించిన పుస్తకాల ను చదవడం అలవర్చుకోవాలని విద్యార్థిగా ఎదిగే క్రమంలో తోటి స్నేహితులను మంచి వారిని ఎంపిక చేసుకోవాలని అన్నారు. సబ్జెక్టు లలో వచ్చే తక్కువ మార్కులను చూసి నిరాశ చెందవద్దు అని, నిరాశ చెందడం వల్ల సమయం వృధా అవడంతో పాటు మానసికంగా బాధను కలగజేస్తుంది అని అన్నారు. ఎలాంటి ఒడిదుడుకులు ఎదురైనా ఎల్లప్పుడూ సంతోషంగాఉండటం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచిం చారు.పై తరగతుల విద్యార్థులు ఇప్పటి నుండే లక్ష్యాన్ని ఎన్నుకొని ఆ దిశగా కష్టపడాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక కళను ఎంపిక చేసుకొని అందుకు ఏమీ చేయాలో, ఎలా చేస్తే చేరుకోగలమో ఆలోచించాలని అన్నారు. అందుకు క్రమ శిక్షణ కూడ అవసరం అని క్రమ శిక్షణ అనేది జీవితంలో రొటీన్ బాగం కావాలని అన్నారు. ఎన్నో ఫేలుర్ తరువాత సక్సెస్ వస్తుందని కావున లక్ష్యాన్ని చేరే క్రమం లో ఎన్నీ ఓటములు చెందిన ప్రయత్నం చేయడం అపవద్దని అన్నారు. జీవితంలో

విద్యార్థులకు సూచనలు ఇస్తున్న ఎస్పి రావుల గిరిధర్

ఎదురయ్యే సమస్యలపై ఫైట్ చేస్తూ ముందుకెళ్లాలని, విద్యార్థులు రోజు ఫిజికల్ యాక్టివిటీస్ చేయాలని తద్వారా ఫిజికల్‌గా స్ట్రాంగ్ అవుతారని అందుకు రోజు గేమ్స్ అడటం, రన్నింగ్ చేయడం అలవర్చుకోవాలని సూచించారు. మీ తల్లద ండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయొద్దని, మీరూ ఏమి కావాలని అనుకుంటున్నారో వారికి తెలియజేసి నచ్చజెప్పాలి అనిఅన్నారు. హెల్మెట్ పెట్టుకోక పోవడం వంటి చిన్న చిన్న తప్పిదాల వాళ్ల ప్రతి సంవత్సరం ఎంతోమంది మరణిస్తున్నారనీ రోడ్ సేఫ్టీ నియమాలు పాటించడం ఎంత అవసరమో విద్యార్థులకు తెలియజేశారు. ఆనంతరం విద్యార్థులు చదువులో,జీవిత లక్ష్యాలను చేరే క్రమంలో ఉన్న సందేహాలను ఎస్పీనీ అడిగి నివృత్తి చేసుకున్నారు. అలాగే ఎస్పీ విద్యార్థి దశలో ఎదురయ్యే సమస్యలను ఎలా అధిక మించారో విద్యార్థులకు తెలియజేశారు. పోలీస్ శాఖ వనపర్తి ప్రజలకు ఏలాంటి సేవలుచేయాలని అనుకుంటున్నారు. అన్న విద్యార్థి ప్రశ్నకు ప్రజలు తాము సురక్షితంగా ఉన్నాము అను కునే విధంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఎస్పీ తెలిపారు. ఈకార్యక్రమంలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు, చెన్నమ్మ తామస్, చాణక్యస్కూల్ ప్రిన్సిపాల్, సాజుపాల్, చాణక్య స్కూల్‌హెడ్మాస్టర్, శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం

**గద్వాల ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** కౌమార బాల బాలికల సంపూర్ణ ఎదుగుదల, ఎదిగే పిల్లల సాధికారతకు కృషి చేసే సంఘమే కిషోర బాలికల సంఘం అని జిల్లా అదనపు కలెక్టర్ నరసింగారావు అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అలంపూర్ క్లస్టర్ లోని ఏడు మండలాలకు సంబంధించిన గ్రామ సంఘాల అధ్యక్షులు, గ్రామ సంఘం సహాయకులతో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాలలోని మహిళలను బలోపేతం చేసేందుకు ఇదొక సామాజిక వేదిక అని, వ్యక్తిగత సమస్యలే కాకుండా గ్రామంలోని పిల్లల సమస్యలకు పరిష్కారం వెతికే సామాజిక దీపికా అని అన్నారు. ముఖ్యంగా కుటుంబ స్థాయిలో ఆడపిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21 సంవత్సరాల వరకు వివాహాలు చేయకూడదని, పిల్లల్ని పనికి

సమావేశంలో పాల్గొన్న గ్రామ సంఘాల అధ్యక్షులు, సహాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు

పంపకుండా ప్రతి రోజు బడికి వెళ్ళే విధంగా చూడాలని అన్నారు. అదేవిధంగా గ్రామ స్థాయిలో మహిళా సంఘాల బాధ్యతను తెలుపుతూ, గ్రామంలోని ఆడ పిల్లలకు సమస్యాత్మకంగా ఉండే ప్రదేశాలు పరిస్థితులు ఏమిటో తెలుసుకుని, పిల్లల హక్కుల భద్రత విషయాలపై తల్లిదండ్రులకు తోటి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 331 కిశోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 13 నుండి 18 సంవత్సరాలలోపు 3573 మంది కిషోర్ బాలికలను పెట్టి సంఘాలలో చేర్పించినట్లు ఆయన తెలిపారు. ఇంకను మిగిలిన వారందరినీ సంఘాలలో చేర్పించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ స్టేట్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ, సర్ప్ డైరెక్టర్ సునీత, సర్ప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జమున, సెర్ప్ ప్రాజెక్ట్ మేనేజర్ సరిత, ఏపీడి నరసింహులు, గ్రామ సంఘాల అధ్యక్షులు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థులకు మెనూ చార్జీల పెంపు

### తెలంగాణ జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర అధ్యక్షులు రిషికేశ్‌రెడ్డి

**ఇటిక్యాల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యా ర్థులను దృష్టిలో పెట్టుకొని హాస్టళ్లలో పాఠశాలలలో చదువుకునే విద్యార్థులకు డైట్ చార్జీలను పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, నాణ్యమైన విద్యను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని గత ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసిందని తెలం గాణ జవహర్ బాల్‌మంచ్ రాష్ట్ర అధ్యక్షులు రిషికేశ్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన అల్లంపూర్ నియోజకవర్గ పర్యటనకు రాగా జిల్లా అధ్యక్షులు సంధ్యబాబు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఎర్ర వల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి ఐజకు చెందిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అవగాహన మరియు గడిచిన టిఆర్ఎస్ పాలనలో పేద విద్యార్థులకు అందాల్సిన పాఠ్యపుస్తకాలు. క్రీడా వస్తువులు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించడంలో విఫలమై నేడు ఆ పేద విద్యార్థులకు అందిస్తున్నటువంటి పౌష్టిక ఆహారం గురించి కాంగ్రెస్ పాలనపై గత బిఆర్ఎస్ ప్రభుత్వం బురద చల్లే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం అని విద్యార్థులకు మంచి విద్యుత్ తో పాటు నాణ్యమైన ఆహారం అందిస్తే విద్యార్థులు దృఢంగా ఉంటారని అందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చొరవతో మంత్రివర్గంతో సమీక్ష జరిపిపేద విద్యార్థుల కొరకు పౌష్టిక ఆహారం అందించాలనే లక్ష్యంతోతో డైట్ మెనూ చార్జీలను పెంచడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్ బాల్‌మంచ్, జిల్లా అధ్యక్షులు సంధ్య, బాబు, ఉపాధ్యక్షులు వెంకట్, ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, హుస్సేన్, సందీప్ కాంగ్రెస్ నాయకులు జవహర్ బాల్ మంచ్ జిల్లా మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో పోస్ట్ కార్డులతో ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్న విద్యార్థులు.వారితో తెలంగాణ జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర అధ్యక్షులు

## పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** పదవ తరగతి వార్షిక పరీక్షలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ కుమార్ అన్నారు. బుధవారం ఉప్పునుంతల మండలంలో పర్యటించారు. అనం తరం పిరాట్వాన్‌పల్లిలోపాఠశాలను సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యా లను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ధ్యేయంగా తరగతి గదుల్లో ఉపాధ్యాయుల విద్యాబోధనకొనసాగించాలని డిఇఒ ఉపాధ్యా యులకు సూచించారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాల లకు సమ యపాలన పాటిస్తూ అంకితభావంతో విధులు నిర్వ హించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక చర్యలుతీసుకుంటుందని అదేతరహాలో ఉపాధ్యా యులు విద్యార్థుల అభివృద్ధికి అభ్యున్నతికి పనిచేయాల్సిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడిపైన ఉంటుందన్నారు. ప్రాథ మిక స్థాయి నుంచి అన్ని సబ్జెక్టుల్లో విద్యార్థులు రాణించేలా చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థులకు చతుర్విధ ప్రక్రియలు వచ్చేలా చూడాలనిప్రతి ఉపాధ్యాయుడు బోధన లో మెళకు వలు పాటించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలని, ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని ఆదేశించారు.విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం రూపొందించిన ( ఆపార్ ఐడి) ఆన్లైన్ ప్రక్రియను

పెరట్వాన్ పల్లి పాఠశాలలో విద్యార్థులచే రీడింగ్ చేస్తున్న డిఈఒ

వెంటనే పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు డిఇఒ ఆదేశిం చారు. నిరంతర సమగ్ర మూల్యాంకనం తదితర అంశాలపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి ప్రతి విద్యార్థి సమగ్ర వివరాలను ఆన్లైన్ ప్రక్రియను పూర్తి చేయాలి అన్నారు. ప్రతి నెలలో మూడో శనివారం నిర్వహించే టీచర్స్ పేరెంట్స్ సమావేశాలనువిధిగా నిర్వహించి విద్యార్థులు సామ ర్థ్యాలు, హాజరుతదితర అంశాలపైఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదం డ్రులతో చర్చించాలనిసూచించారు.పాఠశాలలో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని డిఇఒపరిశీలించి నాణ్యమైన, రుచికరమైన రోజువారి మెను ప్రకారం భోజనాన్ని అందిం చాలని,నాణ్యమైన కూరగాయలు,సరుకులు,బియ్యాన్ని ఉప యోగించి విద్యార్థులకు అందించాలని డిఈఒ సూచించారు.

## భక్తిశ్రద్ధలతో ప్రతిష్ట మహోత్సవం

**బిజినపల్లి, ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** నంది వడ్డేమాన్ గ్రామం లో శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి ఆలయ ప్రతిష్ట మహోత్సవం భక్తిశ్రద్ధలతో బుధవారం ప్రారంభమైంది. గ్రామస్తులు వేద బ్రాహ్మణులమంత్రోచ్చారణ మధ్యభక్తి భావంతో ఓలలాడింది. అర్చకుల మంత్రోచ్చారణ మధ్య గ్రామోత్సవం, యాగశాల, వాస్తు శాంతి, పర్యగ్నీకరణం కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం ఉత్సవానుజ్ఞ, స్వస్తివాచనం, విష్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, ఋత్విగ్వరణం, మృత్సం

గ్రామంలో స్వామివారిని ఊరేగేస్తున్న దృశ్యం

గ్రహణం, అంకురార్పణం, నివేదన, శాత్తుమొఱ, తీర్థప్రసాద వినియోగం కార్యక్రమాలు నిర్వహించారు.ప్రతిష్టాపన మహో త్సవంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం,ఎమ్మెల్యే చిత్రపటానికి క్షీరాభిషేకం

**చిన్న చింతకుంట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** మండల దళిత సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ఎస్సీ వర్గీకరణ అమలుకై శ్రీకారం చుట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డిల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వ హించారు. ఈ సందర్భంగా దళిత నేతలు మాట్లాడుతూ 31 ఏళ్ల పోరాట ఫలితంగా దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు తీర్పు ఇవ్వడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్సీలోని ఏబిసిడి వర్గీకరణ అమలు చేసి తీరుతామని ప్రకటించడంతో రాష్ట్ర సీఎం దేశానికి ఆదర్శంగా నిలిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.శేఖర్, పిలోగు, సామ్సన్, జయరాజ్, డి. వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

**అడ్డాకుల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** బీసీ కుల గణన ఎస్సీ వర్గీకరణ అమ లు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగామండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బుధవారం నాడు మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి పార్టీ నాయకులు ఆధ్వర్యంలో తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ నియోజకవర్గ శాసనసభ్యులు జి. మధు సూదన్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోట శ్రీహరి, డిసిసి జిల్లా కార్యదర్శి గంగుల విజయ మోహన్‌రెడ్డి, నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు షఫీ అహ్మద్, మాజీ ఎంపీటీసీ శకుంతల, శరత్‌కుమార్ రెడ్డి, దశరథ రెడ్డి, జగ్గన్న, బుచ్చన్న గౌడ్, రమేష్ యాదవ్, ఆంజనేయులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులకు కడుపుకోత

**చిన్న చింతకుంట,ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** కొడుకు ఎదిగి ఆదరిస్తాడనుకున్న తల్లిదండ్రులకు కడుపుకోతనే మిగిలింది. మండలంలోని మద్దూరు గ్రామాని కి చెందిన గొల్ల నాగరాజు కుమారుడు కురుమూర్తి (15) మేకలు కాస్తుండ గా వాడు. బుధవారం అమరచింత మండలం చంద్రప్ప తాండ శివారులోని వ్యవసాయ బావిలో ఈతకు వెళ్లగా బావిలోనే మూర్ఛ రావడంతో మృతి చెందాడు.దీంతో చేతికందిన కొడుకు అకాలమరణం చెందడంతో తల్లిదం డ్రులు, బంధువుల బోధనలు పలువురుని కంటతడి తెప్పించాయి. గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి.

## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు

**అడ్డాకుల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:**మండల పరిధిలోని బలీదుపల్లి గ్రామా నికి చెందిన మాజ

## యూనివర్సిటీ ఖ్యాతి మరింత పెరుగుతుంది

### గణిత శాస్త్ర అధ్యాపకుడికి పేటెంట్ హక్కు రావడంపై అధ్యాపకుల హర్షం

**మహబూబ్‌నగర్ బ్యూరో ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** పాలమూరు యూనివర్సిటీలో గణిత శాస్త్ర అధ్యాపకులు డా జమధు మోట మారి రోలర్ స్టాంప్ పరికరంపై పేటెంట్ హక్కులు సాధించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ డా.చంద్రకిరణ్ మధుని అభినందిస్తూ గణితం అంటే భయపడే బాల బాలికల కోసం గణిత రోలర్ స్టాంప్ పరికరం ఒక అద్భుతమైన శిక్షణ సాధనంగా పని చేస్తుందన్నారు.ఈ పరికరం పిల్లలు సంఖ్యలను గుర్తించడంలో జ్ఞాపకం పెట్టడంలో సహాయం చేస్తుందన్నారు. డా.మధు మాట్లాడుతూ ఈ పరికరంలో ఐదుగురి సభ్యుల కృషి ఉందని,ఈ పరికరాన్ని ఉపయోగించి భౌతిక ఆకారాలు మరియు వాటి లక్షణాలను,పిల్లలు గణితంతో సంబంధించి కళలను సృష్టించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో నాగరాజు, సురేష్,డా.రవీందర్ రెడ్డి,డా.అర్జున్ కుమార్, డా.భూమయ్య, డారవికుమార్, డా.కరుణాకర్‌రెడ్డి, డా.చంద్రశేఖర్, రామ్మోహన్,డా.గురుస్వామి, డా. సిద్దరామగౌడ్ పాల్గొన్నారు.

అధ్యాపకుడిని అభినందిస్తున్న పియు బృందం

## వ్యవసాయ బావికి ఈతకు వెళ్లి బాలుడు మృతి

**అమరచింత ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** వ్యవసాయ బావికి ఈతకు వెళ్లి బాలుడు మృతి చెందిన సంఘటన బుధవారం అమరచింత మండలం చంద్రప్ప తాండలో చోటుచేసుకుంది. మహబూబ్‌నగర్ జిల్లా,చిన్నచింతకుంట మండలం మద్దూరు గ్రామానికి చెందిన గొల్లనాగరాజు కుమారుడు కురుమూర్తి 15మేకలకు మేత కోసంఅమరచింత మండలంలోని చంద్రప్పతాండాల్లో ఓ వ్యవసాయ బావి దగ్గర మేకలను ఆపి పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో సరదాగాఈతకు వెళ్లిఈత కొడుతుండగా బావిలోనే కురుమూర్తి అస్వస్థతకు గురై మృతి చెందాడు. చుట్టుపక్కల వ్యవసాయదారులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకొని బాలుడు మృతదేహాన్ని బయటికి తీసి ఆత్మకూర్ ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టంకు పంపారు. బాలుడు తండ్రి గొల్ల నాగరాజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై, సురేష్ తెలిపారు.

బాలుడి మృతదేహం దగ్గర బంధువుల రోధనాలు

## సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం

**మహమ్మదాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు కేఎం. నారాయణ మాట్లాడుతూ నిన్న శాసనసభ లో రెండు చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్న విషయం మనకు తెలిసిందే. ఎన్నో ఏళ్ళుగా పెండింగ్‌లో ఉన్న బిసి కుల గణనను, ఎస్సీల వర్గీకరణ విషయంలో మన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలుచరిత్రలో నిలిచిపోతాయి. అన్నారు.సమాజంలో రెండు ప్రధాన వర్గాలు బిసిలు, ఎస్సీలుఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కులగణన, వర్గీకరణ కార్యక్రమాలు కార్యాచరణకు సిద్ధమయ్యాయి అన్నారు. ఈ నేపథ్యంలో మహ్మదాబాద్ మండల కేంద్రంలో వికారాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మండల యువ నాయకులు లక్ష్మికాంత్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కొత్త నరసింహులు, నీరటి లక్ష్మయ్య, మైబయ్య, మాజీ కోఆప్షన్ సలీం, డాక్టర్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

మాట్లాడుతున్న ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** పదవతరగతి వార్షిక పరీక్ష ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల అన్నారు. ఎస్సి డెవలప్మెంట్ ఆద్వర్యంలో హాస్టల్ విద్యార్థులకు ప్రేరణ తరగతుల నిర్వహణలో భాగంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో నిర్వహించిన శిక్షణా శిబిరానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. అందులో భాగంగా ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల మాట్లాడుతూ మార్చిలో జరగనున్న వార్షిక పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాకు, ఎస్సి డెవలప్మెంట్ వసతి గృహాలకు మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు. కార్యక్రమానికి డిఎస్సి డిఓ ఉమాపతి తో పాటుగా జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, బిసి సంక్షేమ అభివృద్ధి అధికారి అబ్దుల్ ఖలీల్, ఉపాధ్యాయులు స్వామి, సంగీత, నారాయణరెడ్డి, మధు, మహేష్, వసంత్‌రావ్, నరసప్పతో పాటుగా వసతి గృహ సంక్షేమ అధికారులు, వెంకటేష్, అనిత, అఫ్జల్, నిర్మల, జగదీశ్వర్‌రెడ్డి సిబ్బంది పూజారి నర్సింహులు, వసంత్, ఫీబమ్మ, చంద్రయ్య పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బీసీ కులగణన సక్రమంగా లేదు

### - పలువురు బీసీ నాయకుల ఆవేదన

**భూత్పూర్,ఫిబ్రవరి 5,ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టాక స్థానిక ఎన్నికల కోసం చేపట్టిన బీసీ కులగణన తప్పుల తడకగా ఉందని పలువురు బీసీ వర్గాలు,నాయకులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దేశ,రాష్ట్ర జనాభాలో బీసీలే అధికంగా ఉన్నప్పటికి తెలంగాణలో చేపట్టిన బీసీకుల గణన సక్రమంగాలేదని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.కులగణన సమయంలో 57 అంశాలతో కూడిన ఇంటింటి సర్వే జరిపారని,బతుకు తెరువు కోసం వలసవెళ్లిన కుటుంబాలు సర్వేకాలంలో సమయానికి అందుబాటులో లేనందున కులగణన సరైన రీతిలో జరగలేదని బీసీసర్వాలు,బీసీ సంఘాలనాయకులు విమర్శిస్తున్నారు.సర్వే వాస్తవానికి సత్యదూరంలో ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**సర్వే సక్రమంగా లేదు: మత్స్యకార సంఘం అధ్యక్షుడు, బీసీ నాయకుడు గొడుగు వెంకటరాజు ముదిరాజ్**



కాంగ్రెస్ చేపట్టిన బీసీ కులగణన సక్రమంగా లేదు.ఇది వాస్తవానికి సత్యదూరంలో ఉంది,రాష్ట్ర జనాభాలో 56శాతం ఉన్న బీసీ జనాభా ఉండగా,కాంగ్రెస్ ఆగమేఘాలతో చేపట్టిన సర్వే బీసీలు 42.25శాతంగా పరిగణించడం అమానుషమని భూత్పూర్ మండల మత్స్యకార సంఘం అధ్యక్షుడు,బీసీ నాయకుడు గొడుగు వెంకటరాజు పేర్కొన్నారు.దేశంలో బీసీలు 52శాతంఉందని సంగతి రాష్ట్ర ప్రభుత్వం గుర్తెర గాలని అన్నారు.

**రీ సర్వే జరగాలి: బీసీ నాయకుడు,మాజీ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్**



రాష్ట్రంలోకాంగ్రెస్ ఇటీవలచేపట్టిన బీసీ కులగణన తప్పుల తడకగా ఉందని, రాష్ట్రంలో బీసీ కులగణన మళ్లీ చేపట్టాలని (రీ సర్వే)బీసీ నాయకుడు,మాజీ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వ రాజ్‌గౌడ్ డిమాండ్ చేశారు.బీసీ కులగణన సరిచేయాలని ఆయన డిమాండ్ చేశారు.పక్క రాష్ట్రం తమిళనాడులో 57శాతం బీసీ జనాభాగా గుర్తిస్తే,ఇక్కడ మాత్రం 42.25శాతంగా సర్వే జరపడం దురదృష్టకరమని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో బీసీ కులగణన మళ్లీ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

**బీసీలకు తీరని అన్యాయం: ముదిరాజ్ నాయకుడు,మాజీ సర్పంచి ఆకుల వెంకటయ్య ముదిరాజ్**

రాష్ట్రంలో సీఎం రేవంత్ సర్కార్ చేపట్టిన బీసీ కులగణనలో బీసీలకు తీరని అన్యాయంజరిగిందని ముదిరాజ్ నాయకుడు,మాజీ సర్పంచి ఆకుల వెంకట య్య అన్నారు.ఇది వాస్తవానికి చాలా దూరంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీసీలు వాస్తవానికి 56శాతం ఉండగా సర్వేలో 42.25గా గుర్తించడడం హాస్యాస్పదంగా ఉందన్నారు.స్థానికి సంస్థల ఎన్నికలలో బీసీలకు అన్యాయం జరగకుండా సరైన న్యాయం చేకూర్చాలని అన్నారు.

**బీసీలకు న్యాయం జరిగేలా కులగణన చేయాలి : అర్వ శంకరయ్య యాదవ్,రిటైర్డు ఆర్టీసీ ఉద్యోగి**

బీసీ కులగణన బీసీలకు న్యాయం జరిగేలా ఉండాలని,ఈ కుల గణన బీసీల జనాభాను తేల్చడంలో కొంత తేడా కన్పిస్తోందని రిటైర్డు ఆర్టీసీ ఉద్యోగి,బీసీ నాయకుడు అర్వ శంకరయ్య యాదవ్ స్పష్టం చేశారు.యుద్ధప్రాతిపదికన సర్వే ఎన్యుమరేటర్లు ఆగమేఘాల మీద సర్వే జరిపారని,కులగణనలో 57అంశాలతో అందరిని కలవరానికి గురిచేసిందని,రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులగణనను రీ సర్వే జరపాలని కోరారు.

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### ■ నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పి పోయిన/ వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్‌లలో, మెకానిక్ షాపులలో,ఇటుక బట్టీలలో, హోటళ్లలో, వివిధ కంపెనిలలో పనిచేస్తూ, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్‌కు పంపించడం జరుగుతుంది అని.దానిలో భాగంగా నారాయణపేట జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ స్మైల్ విజయవంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లా పరిధిలో ఒక ఎస్సై, నలుగురు సిబ్బందిని నియమించి టీం లు ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఈ సంవత్సరం జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్11 కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించి 66 మంది బాల కార్మికులను పట్టుకోవడం జరిగింది. అందులో 47 బాలురు, 19 మంది బాలికలను పట్టుకొగా అందులో 18 మంది ఇతర రాష్ట్రాలకు చెందిన బాల కార్మికులు ఉన్నారు. మొత్తం 02 కేసులు నమోదు చేసి 13 మంది బాలలను కార్మికులుగా పెట్టుకున్న యజమానులకు 74,000/ రూ. జరిమానా విధించడం జరిగిందని, బాల కార్మికులుగా ఉన్న పిల్లలకు తల్లిదండ్రులకు పాఠశాలలో చర్చే విధంగా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది అని ఎస్పీ తెలిపారు. పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ స్మైల్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## అపరిచిత వ్యక్తులను నమ్మకూడదు

### -సైబర్ నేరగాల చేతిలో మోసపోవద్దు : సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి

**వెల్దండ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** అపరిచిత వ్యక్తులు చెప్పే మాటలనుఎట్టి పరిస్థితులలో నమ్మకూడదని సీఐ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సైబర్ జాగ్రత్త దివాస్‌లో భాగంగా సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ఐ కురుమూర్తి విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల పట్ల ప్రమాదంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కావద్దు, అధిక లాభాల కోసం ఆశపడి ఆన్లైన్‌లో పెట్టుబడులు పెట్టకూడదని, అధిక లాభాలని చెప్పెవన్నీ మోసపూరితమైనవేనని గ్రహించాలి, ఎవరైనా కొత్త వ్యక్తులు మీకు క్యూఆర్ కోడ్ పంపించి దాని స్కాన్ చేస్తే డబ్బులు వస్తాయని చెప్తే ఎట్టి పరిస్థితుల్లో నమ్మకూడదు, ఎట్టి పరిస్థితుల్లో వ్యక్తిగత వివరాలు ఇవ్వకూడదన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోపాల్ రావు, కళాశాల అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.

## కులగనన నివేదికతో అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యం

హర్షం వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**మక్తల్ టౌన్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** శాసనసభలో కుల గణన రిజర్వేషన్ల అంశంపై చర్చ సందర్భంగా మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి బీసీ కులగణనకు బలపరిచిన సందర్భంగా మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తపరచడం జరిగింది. మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు ప్రజా ప్రభుత్వము తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తపరుస్తూ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ప్రజా ప్రభుత్వానికి పెద్ద ఎత్తున జేజేలు పలుకుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలపడం జరిగింది.మక్తల్ అంబేద్కర్ చౌరస్తాలో బాణా సంచాకాల్చి మిఠాయిలు పంచుతూ సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అత్యంత ప్రాధాన్యం ఉన్న కులగనన సర్వేను మరింత పకడ్బందీగా నిర్వహించడమే కాకుండా అసెంబ్లీలో ప్రవేశపెట్టి దానికి అధికారిక ముద్ర కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టి దానికి అధికారిక ముద్ర కల్పించిన సీఎంరేవంత్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. మంగళవారం అసెంబ్లీలో కుల గణన ఎస్సీ వర్గీకరణ నివేదికను ప్రవేశపెట్టడంతో పాటు శాసనసభ శాసనమండలి సభలో ఆమోద ముద్ర వేయడంతో మక్తల్ నియోజవర్గ కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుతూ పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ కుల గణన ఎస్సీ వర్గీకరణ సర్వేతో రాష్ట్రంలోని అన్ని కులాలకుఎంత మేరకు ప్రాధాన్యం ఉందోఅందరికీ తెలియజేశారని ఈసందర్భంగా అన్ని కులాలకు జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం కల్పించే దిశగా ఈ నివేదిక దోహదపడుతుందని అన్నారు. 2011 జనాభా లెక్కలు తప్ప మిగతా ఇలాంటి సర్వేకు అధికారిక ముద్రలేదని సీఎం రేవంత్‌రెడ్డి చేపట్టిన కులగన సర్వేకు మాత్రమే అధికారికమైనదని దీనికి ప్రజా ప్రభుత్వ ఆమోదముద్ర ఉందని అన్నారు. దేశంలోనే కుల గణన సర్వేను చేపట్టి దానిని అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదముద్ర వేయించినతొలి రాష్ట్రం తెలంగాణరాష్ట్రం అనితొలి సీఎం రేవంత్‌రెడ్డి అని ఆయన చరిత్రలో నిలిచిపోతారని కొనియాడారు. భవిష్యత్తులో కులగనన సర్వేవిషయంలో తెలంగాణ రాష్ట్రం ఒక బెంచ్ మార్కుగా మిగతా అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రథోత్సవం

**ఉప్పునుంతల, ఫిబ్రవరి5 ప్రభాతవార్త :** రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని వెల్టూరు గ్రామంలో శ్రీ అలివేలు మంగ సమేత లక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ముగింపు రోజైన బుధవారం వేకువ జామున ఘనంగా రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వివిధ రకాల పూలతో అలంకరించిన రథోత్సవాన్ని ఆలయం నుంచి గ్రామపంచాయతీ సమీపంలో ఉన్న రచ్చ కట్ట వరకు రథం (తేరు) వారి జన సమూహం మధ్య కేరింతలతో మార్మోగింది. ఆలయ కమిటీ నిర్వాహకులుఏర్పాటు చేసిన రథోత్సవాన్ని తిలకించేందుకు వెల్టూరు గ్రామంతో పాటు కొరటికల్, ఈరట్వాన్ పల్లి, లత్తిపూర్, పెనిమెళ్ళ, అయ్యవారి పల్లి, పిరట్వాన్ పల్లి, సూర్య తాండ, వెల్టూర్ తాండల నుంచి భారీ సంఖ్యలో ప్రజలు హాజరై మొక్కలు తీర్చుకున్నారు.రాత్రి ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించినట్లు కమిటీ నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గున్నమోని లింగమయ్య, రాగి వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రెడ్డి రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుషిరాజు మల్లయ్య, చింతోజు చెన్నయ్య, గోస్కే బాల్ రాజ్, గుద్దటి బాలరాజు, తోకల జైపాల్ రెడ్డి, గోస్కే జంగయ్య,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి , యువజన సంఘం సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీటెక్ విద్యార్థికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి,ఫిబ్రవరి5 ప్రభాతవార్త :** కల్వకుర్తి పట్టణంలోని వాసవిక్లబ్ భవనంలో బుధవారం వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ సెక్రటరీ కల్వ హరికృష్ణ జన్మదిన వేడుకలను వాసవి క్లబ్ అధ్యక్షుడు బాదం రాఘవేందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీటెక్ చదువుతున్నటువంటి ఆర్యవైశ్య పేద విద్యార్థికి కల్వ హరికృష్ణ జన్మదినం సందర్భంగా రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. వాసవి క్లబ్ అధ్యక్షులు బాదం రాఘవేందర్, ప్రధాన కార్యదర్శినీలా కోటేశ్వర్, కోశాధికారి మాచిపెద్ది రవి కుమార్‌లు కల్వ హరికృష్ణను శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ కలిమిచర్ల గోపాల్, క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ గుగ్గిళ్లశంకర్, పిఆర్ఓ, నారాయణరాజు, మాజీ అధ్యక్షుడు మాచిపెద్ది అశోక్,ఆర్యవైశ్య సంఘం మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండూరు కృష్ణయ్య, నాయకులు బాదం హరీష్, దాచేపల్లి తిరుపతయ్య, గోవిందు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్వ హరికృష్ణ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

## రేషన్ కార్డుల మంజూరిపై తహసీల్దార్ సమీక్ష సమావేశం

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ కార్తీక్‌కుమార్

**వెల్దండ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో నూతన రేషన్ కార్డుల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికపై మండల పంచాయితీ కార్యదర్శులకు బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్‌కార్తీక్ కుమార్ అవగాహన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్తీక్ కుమార్ మాట్లాడుతూ ఆయా గ్రామాలలో నూతనంగా పెళ్లి చేసుకొని రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు మొట్టమొదటగా భార్యాభర్తలిద్దరూ తమ తల్లిదండ్రుల రేషన్ కార్డులలో తమ పేర్లను ఆయా మండలాల తహసిల్దార్ కార్యాలయాలలో తొలగించుకుంటే నూతనరేషన్ కార్డులు మంజూరు చేయడం సాధ్యమవుతుందన్నారు.పాత రేషన్ కార్డులలో వారి పేర్లను తొలగించకపోతే నూతన రేషన్ కార్డు మంజూరు చేయలేమని, వారి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు, జిరాక్స్‌లను జత చేసి ఆయా గ్రామాలలో కార్యదర్శులకు అందజేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామని, ఎవరు ఎలాంటి అపోహలు చెప్పిన ప్రజలు నమ్మవద్దని తహసీల్దార్ సూచించారు. కార్యదర్శులు విధిగా ఆధార్ కార్డులు సేకరించి వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసీల్దార్(శ్రీనివాస్,గ్రామ కార్యదర్శులు గిరి, ఫయాజ్,భాస్కర్‌తో పాటు ఆయా గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గుంతల రోడ్లకు మరమ్మత్తులు

**వెల్దండ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామంలోని హనుమాన్ దేవాలయం నుండి చెరువు వైపు వెళ్ళే రోడ్డు మార్గంలో గుంతలు మారడంతో గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన గ్రామ యువ నాయకులు మోక్తాల రమేష్ బుధవారం గుంతల రోడ్డుకు మరమ్మత్తులు చేయించారు. గుంతల రోడ్లతో ప్రధానంగా అటుగా వెళుతున్న రైతులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు దృష్టికి తేగా సమస్య పరిష్కారానికి తనవంతుగా కృషి చేశారు. రెడీమిక్స్ వాహనంతో సొంత డబ్బులు వేచించి గుంతల రోడ్లను పూడ్చారు . గ్రామ అభివృద్ధే లక్ష్యంగా రాబోయే రోజుల్లో పనులు చేస్తానని ఈ సందర్భంగా రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బాలరాజు, రాజేష్ రెడ్డి, రమేష్ గౌడ్, శివరాజ్ గౌడ్, రమేష్ యాదవ్, కుప్పగండ్ల ఫిషరీస్ కమిటీ చైర్మన్ మహేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 40 రోజుల యాక్షన్ ప్లాన్‌ను అమలు పరచండి

### కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్

**కృష్ణ, ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మురహరిదొడ్డి ను గుడెబల్లూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్ ఆకస్మికంగా పర్యవేక్షించడం జరిగింది.పర్యవేక్షణలో భాగంగా4వ తరగతి తెలుగు భోదిస్తున్న తరగతిని చూడడం జరిగింది. ఇందులో నేను గోదావరి అనే పాఠమును విని పిల్లలతో ఇంటరాక్ట్ అయి వారితో బోర్డుపై రాసిన పదాలను అడిగి సమాధానాలను రాబట్టి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు.ఇట్టి సమావేశంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈరన్న, ఉపాధ్యాయులు యం.ఆర్.అజయ్, కుమారి ఆకాంక్ష పాల్గొనడం జరిగింది.

## పేటలో సినిమా షూటింగ్

**నారాయణపేట్ టౌన్, ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** నారాయణపేట పట్టణం లోని బారంబావి, కుమ్మరివాడ, పళ్ళ సరఫ్ బజార్ తదితర ప్రాంతాల్లో శర్మస్తూ ఫీలిమ్స్ హైదరాబాద్ ఆధ్వర్యంలో అల్తాఫ్ హసన్ దర్శకత్వంలో బుధవారం అనుశ్రీ అల్తాఫ్ హసన్ హీరో హీరోయిన్‌గా రాజిగాడు రాజయ్యడు పేరుతో తెలంగాణ నేపథ్యంలో కులవృత్తులపై సాగే 2 గంటల పాటు నిర్మించే చిత్ర పట్టణంలో పలు ప్రాంతాల్లో సన్నివేశాలు చిత్రికరించారు.ఈ సందర్భంగా చిత్ర దర్శకులు అల్తాఫ్ హసన్ సెన్సార్ బోర్డ్ సభ్యులు రంగయ్య మాట్లాడుతూ 90శాతం చిత్రం ఉమ్మడి జిల్లాలో పూర్తి అయ్యిందని త్వరలో చిత్రాన్ని విడుదల చేస్తామని షూటింగ్ కు సహకరించిన పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కెమెరామెన్ చిత్ర యూనిట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటిపై క్షేత్ర స్థాయిలో పరిశీలన

**కొత్తకోట ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** కొత్తకోట మండలంలోని ఆమడబాకుల గ్రామంలో బుధవారం తాగునీటిపై ఆయా శాఖల అధికారులు కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. గ్రామ పంచాయతిలో మండల్ స్థాయి టీమ్ డిప్యూటీ ఈఈ, ఎంపీఓ, మిషన్ భగీరథ ఏఈ కలిసి ఓహెచ్ ఎస్ఆర్ క్లినింగ్, ఓపెన్ వెల్స్, హ్యాండ్ పంప్స్,మిషన్ భగీరత పైప్లైన్స్, తదితర మంచినీటి సమస్య పై ఆయా గ్రామాల్లో ప్రజలను తాగునీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వచ్చే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలో తాగునీటిఎద్దడి లేకుండా చూసేందుకు ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎక్కడ కూడా నీటిని పృధా చేయకుండా పృధాగా పోయే నీటిని అరికట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో ఎంపీఓ సుదర్శన్ పాల్గొన్నారు.

## బాలికల హాస్టల్‌లో వంట సహాయకుల నుండి దరఖాస్తులకు ఆహ్వానం

**వెల్దండ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలోని బాలికల హ